టీయూలో బీఈడీ పరీక్షలు ప్రారంభం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 2 : టీయూ పరిధిలో బీఈడీ 1, 2, 3వ సెమిస్టర్ పరీక్షలు గిరిరాజ్ డిగ్రీ కళాశాల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం నిర్వహించిన పరీక్షకు 39 మంది అభ్యర్థులకు అందరూ హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

మగ్గం శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి, ఫిబ్రవరి 2 : మండలకేంద్రంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు మగ్గం, బ్యూటీపార్లర్‌పై శిక్షణ ఇస్తామని, 19-46 ఏండ్ల లోపు మహిళలు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్నేహ సొసైటీ కో-ఆర్డినేటర్ రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కోటగిరిలో 42 రోజుల పాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం మహిళలకు రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8099587454 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సుద్దపల్లి విద్యార్థులు ఎంపిక

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 2 : మండలంలోని సుద్దపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థినులు నిశిత, వర్షిణి జాతీయస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోదావరి తెలిపారు. ఆర్మూర్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈనెల 3 నుంచి 7వరకు నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ దీప్తి, వాణి, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ వనిత, పీడీ లత, పీఈటీ మౌనిక, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక శుక్రవారం అభినందించారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఖిల్లా డిచ్‌పల్లి విద్యార్థులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 2 : రాష్ట్రస్థాయి అండర్ -17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మనోజ్, సిద్ధు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు శుక్రవారం తెలిపారు. ఈ నెల 3, 4, 5వ తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. సదరు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని తీర్మానం

మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్య

బాల్కొండ, ఫిబ్రవరి 2: ఎంపీపీ లావణ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారిని సన్మానించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి తీర్మానం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 2024-25లో చేపట్టాల్సిన పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధిపై చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, జడ్పీటీసీ దాసరి లావణ్య, ఎంపీడీవో సంతోష్‌కుమార్, తహసీల్దార్ శ్రీధర్, వివిధ మండల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన షురూ

కోటగిరిలో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీవో మనోహర్‌రెడ్డి

కందకుర్తిలో ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాంచందర్

ఏర్గట్ల ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కోటగిరి/ డిచ్‌పల్లి/ధర్పల్లి/ జక్రాన్‌పల్లి/ సారంగపూర్/ వర్ని/ బాల్కొండ/ భీమ్‌గల్/ మోర్తాడ్/ ఏర్గట్ల/ మాక్లూర్/రెంజల్/ ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి 2 : సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన షురూ అయ్యింది. ఒక్కో అధికారి ఒకటి, రెండు గ్రామాల చొప్పుల బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తమవంతు సేవలు అందిస్తామని తెలిపారు. కోటగిరిలో ప్రత్యేక అధికారులను సర్పంచ్ పత్తి లక్ష్మణ్, సిబ్బంది అధికారులను సన్మానించారు. డిచ్‌పల్లి మండలంలోని 34 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీవో గోపీబాబు తెలిపారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ధర్పల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించడంతో బాధ్యతలు చేపట్టారు. ధర్పల్లి, సీతాయిపేట్, మరియా తండా ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టి మాట్లాడారు.

జక్రాన్‌పల్లి మండలకేంద్రంతోపాటు బ్రాహ్మన్‌పల్లిలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో బ్రహ్మానందం బాధ్యతలు చేపట్టారు. గ్రామస్తులు ఆయనను సన్మానించారు.

రూరల్ మండలంలోని గుండారం మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా శుక్రవారం రూరల్ మండల తహసీల్దార్ అనిరుధ్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌రావు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ అంకల గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, ఆఫీసర్‌ను స్వాగతించి సన్మానించారు. వర్ని మండలంలోని 22 గ్రామాలకు 11 మంది ప్రత్యేక అధికారులను నియమించగా.. వారు బాధ్యతలు స్వీకరించారు.

బాల్కొండలో ఎంపీడీవో సంతోష్‌కుమార్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. భీమ్‌గల్ మండలంలోని 27 గ్రామాలకు 13 మంది ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. బాచన్‌పల్లిలో తహసీల్దార్ వెంకటరమణ, బడా భీమ్‌గల్‌లో ఎంపీడీవో రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు.

మోర్తాడ్, గాండ్లపేట్ గ్రామాలకు ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, దోన్‌పాల్, సుంకెట్ గ్రామాలకు తహసీల్దార్ సత్యనారాయణ, తిమ్మాపూర్, వడ్యాట్ గ్రామాలకు ఎంపీవో శ్రీధర్, ధర్మోరా, శెట్‌పల్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వరాజ్, దొన్కల్ గ్రామానికి ఏవో లావణ్య, పాలెం గ్రామానికి సూపరింటెండెంట్ లింగన్న ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.

ఏర్గట్ల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. గుమ్మిర్యాల్, తాళ్లరాంపూర్ గ్రామాలకు తహసీల్దార్ యూసుఫ్, తొర్తి, దోంచంద గ్రామాలకు మండల వ్యవసాయాధికారి మహ్మద్ అబ్దుల్ మాలిక్, ఏర్గట్ల, బట్టాపూర్, నాగేంద్రనగర్ గ్రామాలకు ఎంపీవో శివచరణ్, తడ్‌పాకల్ గ్రామానికి పీఆర్ ఏఈ విక్రం ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరించారు. అధికారులను ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, మండల కోఆప్షన్ మెంబర్ అష్రాఫ్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు అభినందించారు.

మాక్లూర్ మండలంలో 30 జీపీలకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. మేజర్ గ్రామ పంచాయతీలు మాక్లూర్, కల్లడి గ్రామాలకు ఎంపీడీవో జైకాంత్రి, గుత్పకు తహసీల్దార్ ఎంఏ షబ్బీర్, గొట్టిముక్కలకు ఎంఈవో సచిదానందా, అమ్రాద్‌కు ఏఈ అన్వేష్‌రెడ్డి నియమితులయ్యారు. మిగతా జీపీలకూ స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది.

రెంజల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పాలనలో ప్రజలకు ఇబ్బందులకు ఆస్కారం లేకుండా చూడాలని జీపీ కార్యదర్శులకు ఎంపీడీవో శంకర్ సూచించారు. ఆర్మూర్, ఆలూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో పంచాయతీ ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు.

సమస్యల పరిష్కరానికి చర్యలు

ఆర్మూర్ మండలం చేపూర్ ప్రత్యేకాధికారిగా మండల పశుసంవర్ధక శాఖ అధికారి లక్కం ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో సమస్యల పరిష్కరానికి చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విరిగిపోయిన కిటికీని బాగు చేయించాలని, మరుగుదొడ్ల వద్ద నీటి సౌకర్యం కల్పించాలని కార్యదర్శి హరీశ్‌ను ఆదేశించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను కాపాడడానికి పైపులను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట జీపీ సిబ్బంది, ఎంపీటీసీ బాల నర్సయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్ట్ సునీత

ఇందల్వాయి, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని కేజీబీవీలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సైకాలజిస్ట్ సునీత హాజరై మాట్లాడారు. జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్య పరిస్థితులు, పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలి తదిత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్ష, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ శోభ, డీహెచ్ఈడబ్ల్యూ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, జనరల్ స్పెషలిస్ట్ కవిత, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి

శ్రీనివాస్ (ఫైల్)

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 2: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ మధుమలంచ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సి.శ్రీనివాస్ (55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. నాలుగు రోజుల క్రితం ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో ముందుగా బోధన్‌లో ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. హెచ్ఎం వందనాల నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఆయన అంత్యక్రియలను మల్కాజ్‌గిరిలోని ఆయన స్వగృహంలో శనివారం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

వాటర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన నగర మేయర్

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్ దండు నీతూకిరణ్

ఖిలీల్‌వాడి, ఫిబ్రవరి 2 : నగరానికి తాగునీరు సరఫరా చేసే అలీసాగర్ ఫిల్టర్ బెడ్‌లో నీటి శుద్ధిని మేయర్ దండు నీతూకిరణ్ శుక్రవారం పరిశీలించారు. స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. ఆమె వెంట డిప్యూటీ ఇంజినీర్ ఆనంద్‌సాగర్, అసిస్టెంట్ ఇంజినీర్ శంకర్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఆపరేషన్ స్మైల్-10

- నెలరోజుల్లో 65 మంది చిన్నారుల గుర్తింపు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 2 : నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-10 కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నామని సీపీ కల్మేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని ప్రతి డివిజన్‌కు ఒక బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు 18 ఏండ్లలోపు ఉన్న 65 మంది పిల్లల్ని గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ)కి అప్పగించినట్లు పేర్కొన్నారు. నగరంలోని రెండో టౌన్ పరిధిలో బాలలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ఇద్దరు యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సిబ్బంది గుర్తించిన బాలల వివరాలను 'దర్పన్' యాప్‌లో నమోదు చేసి, వారి చిరునామాను గుర్తించేందుకు కృషిచేస్తున్నామని సీపీ తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు మల్లేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని తట్టికోట్‌లో బీడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బలరాం

రెంజల్, ఫిబ్రవరి 2: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఎంపికైన ఆదర్శ పాఠశాల 9వత రగతి విద్యార్థిని మాలతిని శుక్రవారం ప్రిన్సిపాల్ బలరాం అభినందించారు. ఉమ్మడి జిల్లాల ఎస్‌జీఎఫ్ అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈనెల 3 నుంచి 5వరకు కరీంనగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని మాలతి తన సత్త చాటాలని ప్రిన్సిపాల్ బలరాం అన్నారు.

సంక్షిప్తంగా..

- సుభాష్‌నగర్, ఫిబ్రవరి 2 : నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్‌లో వివేకానంద జయంతి ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. యువతకు జిల్లా స్థాయి ఉపన్యాసపోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి వివేకానందుని పుస్తకాలతోపాటు నగదు బహుమతిని అందజేశారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 2 : మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ గణేశ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
- కోటగిరి, ఫిబ్రవరి 2 : స్థానిక కేజీబీవీలో కుష్ఠు వ్యాధి నియంత్రణపై ఆరోగ్య శాఖ విస్తీర్ణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. చర్మం స్పర్శ కోల్పోయినా, మచ్చలు ఏర్పడినా వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో చూయించుకోవాలని సూచించారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనతపై అవగాహన కల్పించారు.
- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 2 : టీయూలో పీజీ, ఎల్ఎల్‌బీ మిగిలిన సీట్లను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులతో భర్తీ చేయాలని ప్రొఫెసర్ యాదగిరికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.
- మోపాల్ (ఖిలీల్‌వాడి), ఫిబ్రవరి 2 : మండలంలోని బోర్గాం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ 3వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవ్‌రెడ్డి కుటుంబీకులతో కలిసి పూజలు చేసి, అన్నదానం చేశారు. అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఈగ సంజీవ్‌రెడ్డి ఎన్నిక కావడంతో సన్మానించారు.
- చందూర్, ఫిబ్రవరి 2 : మండలంలోని ఘన్‌పూర్‌లో శుక్రవారం లెప్రసీ సర్వే చేపట్టారు. కుష్ఠువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిచారు.
- మోస్రా (చందూర్), ఫిబ్రవరి 2 : మోస్రా మండల కేంద్రంలోని ఆశవర్కర్లు తహసీల్దార్ సాయిలుకు శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా చేపట్టనున్న గ్రామీణ బంద్ సమ్మెలో తాము పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.
- శక్కర్‌నగర్, ఫిబ్రవరి 2: బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికలను పట్టణంలోని విశ్వకర్మ భవనంలో శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా శ్రీపాదోజ్‌వార్ జనార్దన్ చారి, ప్రధాన కార్యదర్శిగా త్రివేణి నాగరాజు, కోశాధికారిగా మల్లేశ్వరం నారాయణ చారి, ఉపాధ్యక్షుడిగా బొప్పాపురం హనుమాన్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెల్లపల్లి శ్రీనివాసాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా మారోజు మురహరి చారి, మారోజు సుధాకర్ చారి, సుంకోజు హరికాంత్ చారి, కన్నోజ్‌వార్ బాలాజీ చారి, అశోక్ చారి వ్యవహరించారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి2: పట్టణంలోని రాజారాం నగర్ దేవాంగ సంఘం అధ్యక్షుడిగా కామని చంద్రమోహన్ శుక్రవారం ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా సభ్యులు తెలిపారు. ఆ సంఘం జిల్లా సభ్యుడు కామని చంద్రమోహన్ ను సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు గోపాల వినాయక్, రఘునాథ్, భూమేశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.
- శక్కర్‌నగర్, ఫిబ్రవరి 2: బోధన్ పట్టణ ప్రజలు ఆస్తిపన్నులను సకాలంలో మున్సిపల్ కార్యాలయంలో చెల్లించాలని కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ అన్నారు. ఆస్తిపన్ను బకాయి పడిన పట్టణంలోని 11మందికి చెందిన వ్యాపార సముదాయాల షెట్టర్లకు శుక్రవారం తాళాలు వేసి సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పన్ను బకాయి ఉన్న వారు మున్సిపల్ కార్యాలయంలో కాని, మీసేవా కేంద్రాల్లో కానీ చెల్లించాలని ఆయన సూచించారు. లేని పక్షంలో ఆస్తులు జప్తు చేస్తామని ఆయన హెచ్చరించారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి2: రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి రెండో రైల్వే గేటును 45 రోజుల పాటు మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. పట్టణం నుంచి జక్రాన్‌పల్లి, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులు గోవింద్‌పేట్ మార్గంలో వెళ్లాలని సూచించారు.
- వినాయక్‌నగర్, ఫిబ్రవరి 2 : నగరంలోని ఐదోటౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో మట్కా నిర్వహిస్తున్న వారిపై టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం దాడి నిర్వహించింది. నాగారం పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దాడి చేసి ముగ్గురు మట్కారాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.3,440 నగదు సీజ్ చేసి, నిందితులను ఐదోటౌన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు. దాడి చేసిన వారిలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య, సిబ్బంది లస్మన్న, రాములు, అనిల్‌కుమార్, ఆజాం పాల్గొన్నారు.
- బోధన్ రూరల్, ఫిబ్రవరి 2: సాలూరా మండల కేంద్రంలోని వాగ్దేవీ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీల్లో తమ ప్రతిభను చాటి గోల్డ్‌మెడల్స్ సాధించారు. గత నెల 28న హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో ఎం.జశ్వంత్ గౌడ్(6వ తరగతి), ఎం.భవ్యశ్రీ(4వ తరగతి) గోల్డ్‌మెడల్స్ సాధించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు పి.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఇందిర, మల్లేశ్‌తోపాటు వారి తల్లిదండ్రులు అభినందించారు.

కొత్త మలుపు తిరిగిన మిస్సింగ్ కేసు

- స్థానిక యువకుడే కిడ్నాప్ చేశాడా?
- పోలీసుల అదుపులో అనుమానితుడు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 2 : జిల్లాకేంద్రంలోని మాలపల్లి మసీదు ఏరియాలో నివాసం ఉండే ఏడేండ్ల బాలుడు మహ్మద్ మిహాజ్ జనవరి 30న అదృశ్యమైన విషయం తెలిసిందే. ఈ ఘటన రోజుకో మలుపు తిరుగుతున్నది. బాలుడి కుటుంబీకులు వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయగా.. ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. బాలుడి ఇంటి సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా.. అదేరోజు సాయంత్రం మాలపల్లికి చెందిన యువకుడు సోహైల్ (కారు డ్రైవర్) తన బైక్‌పై మిహాజ్‌ను ఎక్కించుకొని వెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. తమ కుమారుడు తప్పిపోలేదని, కిడ్నాప్‌నకు గురయ్యాడని తల్లిదండ్రులు బలంగా నమ్ముతున్నారు.

బాలుడి కోసం స్థానికులతో కలిసి వెతికిన అనుమానితుడు..

మిహాజ్ కోసం కుటుంబీకులు, బంధువులు గాలిస్తుండగా సోహైల్ సైతం వారితో వెతికాడు. తాను బైక్‌పై ఎక్కించుకొని వెళ్లిన ఏరియాలు కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల సీసీ కెమెరాలను వెతుకుదామని అందరినీ తప్పుదోవ పట్టించడం విశేషం. సోహైల్ ఫిబ్రవరి 1న విజయవాడకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. సోహైల్ శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చినట్లు గుర్తించిన పోలీసులు.. అతని అదుపులోకి తీసుకొని నిజామాబాద్‌కు తీసుకువచ్చారు. తాను బైక్‌పై ఎక్కించుకొని కొద్ది దూరంలో మాలపల్లిలో బాలుడిని దింపినట్లు అనుమానితుడు చెప్పినట్లు సమాచారం. అనుమానితుడు విజయవాడకు ఎందుకు వెళ్లాడు? బాలుడిని కిడ్నాప్ చేసి విజయవాడలో ఎవరికైనా అప్పగించాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. బాలుడి ఆచూకీ ఏమైందని కుటుంబీకులు, బంధువులు వన్‌టౌన్‌కు శుక్రవారం సాయంత్రం తరలివచ్చారు. త్వరలోనే బాలుడి ఆచూకీ కనుగొంటామని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★సూర్య ఎంటర్‌ప్రైజెస్: టూత్‌బ్రష్, పెన్స్, కాటన్ విక్స్, మిషన్స్‌పై ప్రతినెలా అధిక ఆదాయం, 50% తిరిగి కొనుగోలు, టూత్‌బ్రష్, స్క్రబ్బర్, పెన్స్ కొరకు జిల్లాల వారీగా డీలర్స్ కావలెను. 7794907692. NT-311506

CHANGE OF NAME

★I'm PASHAPU SHARANYA, W/o. Prem Kumar, R/o. 79-83, Arya Morthad, Nizamabad District, TS, have Changed My Name as KETHIREDDY SHARANYA, W/o. Kethireddy Prem Kumar. NT-311517

CHANGE OF NAME

★I'm DANDU GANGARAM, S/o. Dandu Bajanna, R/o. 1-111, Velmal, Nizamabad District, TS, have Changed My Name as DHANDU GNAGADHAR, S/o. Dhandu Bajanna. NT-311517

CHANGE OF NAME

★I'm MAMIDI RAVI KUMAR, S/o. Mamidi Laxma Reddy, R/o. 3-93/2, Kisan Nagar, Balkonda, Nizamabad District, TS, have Changed My Name as MAMIDI RAVIKUMAR REDDY, S/o. Mamidi Laxma Reddy. NT-311517

CHANGE OF NAME

★I'm SHAIK QUADER, S/o. Shaik Hussain, R/o. 9-2-102, Nizamabad District, TS, have Changed My Name as SHAIK ABDUL KHADER, S/o. Shaik Hussain. NT-311517

CHANGE OF NAME

★I, KADAMANCHI GANGARAM, R/o. D-57, Borgaon P, Nizamabad District, TS. Henceforth shall be Known as KADAMANCHI GANGADHAR, S/o. Kadamanchi Gangaram. NT-311517

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'ఉపాధి' కూలీలకు స్వీట్లు పంపిణీ

కమ్మర్‌పల్లిలో కేక్‌కట్‌చేసి తినిపించుకుంటున్న ఎంపీపీ లోలపు గౌతమీ సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు

కమ్మర్‌పల్లి/ఏర్గట్ల, ఫిబ్రవరి 2: జాతీ